డ్రాఫ్ట్ సీడ్స్ బిల్లు 2025
(Draft) Seeds Bill 2025

ఆశా (ASHA) - కిసాన్ స్వరాజ్ విశ్లేషణ :

ASHA (అలయన్స్ ఫర్ సస్టైనబుల్ అండ్ హోలిస్టిక్ అగ్రికల్చర్) భారతదేశంలో వాణిజ్య విత్తనాల వ్యాపారాన్ని నియంత్రించడానికి ఒక సమగ్ర చట్టం ఉండాలని కోరుకుంటోంది. ఈ చట్టం రైతు-కేంద్రీకృతం అయి ఉండాలి, మరియు రాష్ట్ర ప్రభుత్వాల రాజ్యాంగబద్ధ అధికారాన్ని నిలబెట్టేదిగా ఉండాలి. ప్రస్తుతం ఉన్న విత్తన-సంబంధిత చట్టాలు విత్తనాలను ఉత్పత్తి చేసే రైతులు మరియు విత్తనాలను వినియోగించే రైతులు ఇరువురి ప్రయోజనాలను కాపాడడానికి ఎంత మాత్రం సరిపోవని మేము విశ్వసిస్తున్నాము.

ఏ చట్టం వచ్చినా అది విత్తనాలను వినియోగించే రైతులకు, విత్తనాలను ఉత్పత్తి చేసే రైతులకు, రైతుల సమూహాలకు, రైతుల సాంప్రదాయ సేద్య పద్ధతులకు మద్దతునిచ్చేలా ఉండాలి. వారి హక్కులను రక్షించే విధంగా ఉండాలి.

Email: asha.kisanswaraj@gmail.com ; Website: https://kisanswaraj.in

Background - నేపథ్యం

- India's seed industry is valued at around 62000 crore rupees in 2023-24 as per some estimates (it was around 4000 crore rupees some 20 years ago)
- In the recent past, farmers have reported losses estimated at tens of thousands of crores of rupees, due to spurious/sub-standard seeds - In 2021, Telangana authorities seized around 346 tons of spurious seeds, mainly of cotton and chili. Reports exist of watermelon/musk melon seed failure in UP, Sunflower in Punjab, Hybrid Maize in Bihar, Soybean seed in Madhya Pradesh and Maharashtra, Tur seed in Maharashtra and so on in just 2024-25..... Such losses become a matter of life and death for farmers steeped in agrarian distress
- Private firms account for 71% of India's seed production now. Two major industry associations in India (apart from others): FSII led by MNCs and NSAI consisting of Indian seed companies mainly.
- Doubling Farmers' Income (DFI) Report estimates that 60-65% of India's seed is still farm-saved or unlabelled. However, as per a study by scientists with IISS, the overall contribution of formal seed sector has increased from 45 per cent to 54 percent during the year 2016 to 2018. The analysis of primary data showed that ratio of formal and informal seed sector was 64.20 : 35.80 for field crops, 67.10 : 32.90 for cereals, 57.20 : 42.80 for pulses and 52.30 : 47.70 for oilseeds. It is clear that robust regulation is needed to protect farmers' livelihoods, vis-a-vis the seed that they use.

- కొన్ని అంచనాల ప్రకారం 2023-24లో భారతదేశ విత్తన పరిశ్రమ యొక్క విలువ సుమారుగా 62,000 కోట్ల రూపాయలుగా ఉంది (20 సంవత్సరాల క్రితం ఇది సుమారుగా 4,000 కోట్ల రూపాయలు మాత్రమే)
- ఇటీవలి కాలంలో నివేదికల ప్రకారం నకిలీ/నాసిరకం విత్తనాల వల్ల రైతులకు దాదాపుగా కొన్ని వేల కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లింది – తెలంగాణలో 2021లో సుమారు 346 టన్నుల నకిలీ విత్తనాలను తెలంగాణ అధికారులు జప్తుచేశారు. ఇవి ప్రధానంగా పత్తి, మిర్చి విత్తనాలు. 2024-25లోనే ఉత్తరప్రదేశ్‌లో పుచ్చకాయ/ఖర్బూజ విత్తనాల వైఫల్యం, పంజాబ్‌లో పొద్దుతిరుగుడు, బిహార్‌లో హైబ్రిడ్ మొక్కజొన్న, మధ్యప్రదేశ్-మహారాష్ట్రలో సోయాబీన్ విత్తనాలు, మహారాష్ట్రలో కంది విత్తనాలు మొదలైనవి విఫలమైనట్లు నివేదికలు ఉన్నాయి. ఈ నష్టాలు వ్యవసాయ సంక్షోభంలో కూరుకుపోయి ఉన్న రైతులకు జీవన్మరణ సమస్యగా మారాయి.
- ప్రస్తుతం భారతదేశంలో మొత్తం విత్తన ఉత్పత్తిలో 71% ప్రైవేటు కంపెనీలు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి అని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. భారతదేశంలో రెండు ప్రధాన విత్తన పారిశ్రామిక సంఘాలు (ఇతరులతోపాటు): ఇవి బహుళజాతి సంస్థలు నడిపే FSII, మరియు ప్రధానంగా భారతీయ విత్తన కంపెనీలతో కూడిన NSAI.
- రైతుల ఆదాయం రెట్టింపు చేయడంపై వచ్చిన (DFI) నివేదిక ప్రకారం, ఇప్పటికీ ఇంకా 60-65% విత్తనాలు రైతులు తామే నిల్వ చేసుకున్నవి లేదా ఎటువంటి కంపెనీ ముద్రలు లేనివి వాడుతున్నారు. అయితే IISS శాస్త్రవేత్తల అధ్యయనం ప్రకారం, 2016 నుంచి 2018 మధ్య కాలంలో విత్తన పరిశ్రమల వాటా 45% నుంచి 54%కి పెరిగింది. ప్రాథమిక డేటా విశ్లేషణలో ఫార్మల్ మరియు ఇన్ఫార్మల్ విత్తన పరిశ్రమల నిష్పత్తి పంట ధాన్యాలకు 64.20 : 35.80, తృణ ధాన్యాలకు 67.10 : 32.90, పప్పు ధాన్యాలకు 57.20 : 42.80, నూనె గింజలకు 52.30 : 47.70గా ఉంది. రైతుల జీవనోపాధిని కాపాడేందుకు, విత్తన వ్యాపారం పై పటిష్ఠమైన నియంత్రణ అవసరమని స్పష్టంగా తెలుస్తోంది.

Brief Background - సంక్షిప్త నేపథ్యం

- Various Seeds-related statutes exist in India - Destructive Insects and Pests Act 1914 (Plant Quarantine Order 2003), Essential Commodities Act 1955 (Seeds Control Order 1983), Seeds Act 1966, Environment Protection Act 1986 (1989 Rules related to GMOs/hazardous micro-organisms and products thereof), Consumer Protection Act 1986; Geographical Indication of Goods Act 1999; Protection of Plant Varieties &Farmers' Rights (PPV&FR)Act 2001, Biological Diversity Act (BDA) 2002 etc.
- Commercial seed trade regulation is right now done through Seeds Act 1966 and Seeds Control Order 1983 under Essential Commodities Act: https://seednet.gov.in/LegalandAdminFramework.aspx
- Seeds Act 1966 regulates only Notified Seeds. For some unknown reason, amendments were not made to that Act to regulate all Seed. Several provisions are indeed irrelevant to the present day seed sector's regulation now including the ones related to Offences & Penalties.
- Seeds Control Order 1983 is used as the main tool to regulate, to circumvent the deficiencies of the Seeds Act. This Order is under the Essential Commodities Act 1955.

- భారతదేశంలో విత్తనాలకు సంబంధించి అనేక చట్టాలు ఉన్నాయి – డిస్ట్రక్టివ్ ఇన్సెక్ట్స్ అండ్ పెస్ట్స్ యాక్ట్ 1914 (ప్లాంట్ క్వారంటైన్ ఆర్డర్ 2003), ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ 1955 (సీడ్స్ కంట్రోల్ ఆర్డర్ 1983), సీడ్స్ యాక్ట్ 1966, ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986 (జీఎంఓలు/హానికర మైక్రో-ఆర్గానిజమ్స్ మరియు వాటి ఉత్పత్తులకు సంబంధించిన 1989 నియమాలు), కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986; జియోగ్రాఫికల్ ఇండికేషన్ ఆఫ్ గూడ్స్ యాక్ట్ 1999; ప్రొటెక్షన్ ఆఫ్ ప్లాంట్ వెరైటీస్ & ఫార్మర్స్ రైట్స్ (PPV&FR) యాక్ట్ 2001, బయోలాజికల్ డైవర్సిటీ యాక్ట్ (BDA) 2002 మొదలైనవి.
- ప్రస్తుతం వాణిజ్య విత్తన వ్యాపార నియంత్రణ 1966 విత్తన చట్టం (సీడ్స్ యాక్ట్) మరియు నిత్యావసర సరుకుల చట్టం కింది విత్తన నియంత్రణ ఆదేశం 1983 ద్వారా జరుగుతోంది: https://seednet.gov.in/LegalandAdminFramework.aspx
- విత్తన చట్టం-1966 కేవలం నోటిఫైడ్ విత్తనాలను మాత్రమే నియంత్రిస్తుంది. ఏవో తెలియని కారణాలవల్ల ఈ చట్టంలో అన్ని రకాల విత్తనాలను నియంత్రించేలా సవరణలు చేయలేదు. నేటి విత్తన రంగ నియంత్రణకు సంబంధించి ఈ చట్టంలోని అనేక నిబంధనలు (ముఖ్యంగా నేరాలు & శిక్షలకు సంబంధించినవి) అప్రస్తుతంగా మారాయి.
- విత్తన చట్టంలోని లోపాలను అధిగమించడానికి, క్రమబద్ధీకరించడానికి విత్తన నియంత్రణ ఆదేశం-1983నే ప్రధాన సాధనంగా ఉపయోగిస్తున్నారు. ఈ ఆదేశం 1955 నిత్యావసర సరుకుల చట్టం (ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్) కింద ఉన్నది.

Seeds Bill 2004 :: సీడ్స్ బిల్లు 2004

- In 2004, a Seeds Bill was tabled in the Rajya Sabha. https://seednet.gov.in/PDFFILES/Seed_Bill_2004.pdf . This was referred to the Standing Committee on Agriculture on 16/12/2004, which gave its report on 28/11/2006
- The Bill was brought in close on the heels of India's approval of transgenic Bt cotton seeds
- This Bill received huge backlash from farmers in India, because it sought to regulate farmers and their traditional practices with seeds (Sec.43) and did not exclude farmers from the purview of regulation in unambiguous ways. **CRIMINALISATION OF FARMERS WAS A CERTAIN OUTCOME FROM THAT BILL**.
- Any farmer who faces losses due to failure of the seed to perform as per expected standards, was asked to claim compensation under Consumer Protection Act 1986, and no provision was made within the Seeds Bill 2004
- It also allowed "provisional registration of transgenic seeds" for two years before clearance under EPA is obtained!
- Self Certification of Seed was provided for!
- State Govts were also facing problems with Bt cotton seed pricing around that time without any statutory tool to regulate royalty and licensing fees, and wanted price regulation to be brought in into the Bill and were opposed to the fact that price regulation was not included.

https://indiatogether.org/seedbill-agriculture

- **2004లో రాజ్యసభలో విత్తన బిల్లుని (సీడ్స్ బిల్) ప్రవేశపెట్టారు. https://seednet.gov.in/PDFFILES/Seed_Bill_2004.pdf**
- **ఈ బిల్లును 16/12/2004న వ్యవసాయ స్థాయీ సమితికి పంపారు. ఆ సమితి 28/11/2006న తన నివేదిక సమర్పించింది**
- **భారతదేశం ట్రాన్స్‌జెనిక్/జన్యు మార్పిడి బీటీ కాటన్ విత్తనాలకు అనుమతి ఇచ్చిన తర్వాత ఈ బిల్ తీసుకొచ్చారు.**
- **ఈ బిల్‌కు భారత రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఎందుకంటే ఇది రైతులను మరియు వారి సాంప్రదాయ విత్తన ఆచరణలను నియంత్రించే ప్రయత్నం చేసింది (సెక్షన్ 43). ఈ బిల్లులో రైతులను నియంత్రణ పరిధి నుంచి స్పష్టంగా మినహాయించకపోవడం వల్ల రైతులను నేరస్తులుగా మార్చడం ఖాయం అని అర్థమైంది.**
- **విత్తనం ఆశించిన ప్రమాణాలకు అనుగుణంగా పనిచేయకపోతే నష్టపోయే రైతులు పరిహారం కోసం వినియోగదారుల రక్షణ చట్టం (కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్) 1986 కింద కేసు వేయాల్సి వచ్చేది. కానీ విత్తన బిల్ (సీడ్స్ బిల్) 2004లో దీని కోసం ప్రత్యేక నిబంధన ఏమీ లేదు.**
- **ఈ బిల్లులో ట్రాన్స్‌జెనిక్/జన్యు మార్పిడి విత్తనాలకు పర్యావరణ పరిరక్షణ చట్టం (ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్/EPA 1986) కింద అనుమతి రాకముందే రెండు సంవత్సరాల పాటు "తాత్కాలిక రిజిస్ట్రేషన్" ఇవ్వడానికి అనుమతి ఉంది!**
- **స్వయం-ధృవీకరణ (Self-Certification of Seed) కూడా అనుమతించారు!**
- **ఆ కాలంలో బీటీ కాటన్ విత్తనాల ధరలపై రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యలు ఎదుర్కొన్నాయి. రాయల్టీ మరియు లైసెన్సింగ్ ఫీజులను నియంత్రించే చట్టబద్ధ సాధనం లేకపోవడంతో, ధరల నియంత్రణను బిల్‌లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాలు కోరాయి. బిల్‌లో ధరల నియంత్రణ లేకపోవడాన్ని వ్యతిరేకించాయి.**

Amendments moved in 2010 on 2004 Bill
2004 బిల్లుపై 2010లో సవరణలు ప్రతిపాదించబడ్డాయి.

- 72 changes were proposed in 2010 as Amendments to Seeds Bill 2004 which was stuck in the Parliament: https://prsindia.org/files/bills_acts/bills_parliament/2004/Amendments_to_Seeds_Bill_as_on_9_Nov_2010.pdf and https://prsindia.org/files/bills_acts/bills_parliament/2004/amendments%20seeds%2017%20feb%202011.pdf
- An analysis here compares the Seeds Bill 2004 with the recommendations made by a Parliamentary Standing Committee and the Amendments proposed in 2010: https://prsindia.org/files/bills_acts/bills_parliament/2004/Note_on_official_Amendments_in_Seeds_Bill_2004.pdf
- Improvements compared to 2004 included the fact that **Farmers' customary practices exempted from regulation, except sale of seed under a brand name**. These amendments also **excluded Farmers from the definition of Producer**.
- **Provisional Registration for transgenic seeds deleted. Similarly, Self Certification provision removed.**
- **Reduced the registration period for registered varieties by several years**, compared to the 2004 Bill.
- Foreign certification agencies may be notified for recognition!
- **Penalties for offences were increased slightly**, but not as per the recommendations of the Parliamentary Standing Committee
- **A Compensation Committee proposed within the Seeds Bill**

ASHA response: https://kisanswaraj.in/seeds-bill-amendments-sought/

- **2010లో పార్లమెంటులో చిక్కుకు పోయిన సీడ్స్ బిల్ 2004 కి 72 సవరణలు ప్రతిపాదించారు:** https://prsindia.org/files/bills_acts/bills_parliament/2004/Amendments_to_Seeds_Bill_as on_9_Nov_2010.pdf మరియు https://prsindia.org/files/bills_acts/bills_parliament/2004/amendments%20seeds%2017%20feb%202011.pdf
- **సీడ్స్ బిల్ 2004ని, పార్లమెంటరీ స్థాయీ సమితి సిఫార్సులను, 2010లో ప్రతిపాదిత సవరణలను పోల్చి చేసిన విశ్లేషణ ఇక్కడ ఉంది:** https://prsindia.org/files/bills_acts/bills_parliament/2004/Note_on_official_Amendments_in_Seeds_Bill_2004.pdf

2004 బిల్లు తో పోలిస్తే మెరుగైన అంశాలు:

- రైతుల సాంప్రదాయ ఆచరణలకు నియంత్రణ నుంచి మినహాయింపు ఇచ్చారు (బ్రాండ్ పేరుతో విక్రయిస్తే తప్ప)
- రైతులను "ఉత్పత్తిదారు" నిర్వచనం నుంచి పూర్తిగా తొలగించారు.
- ట్రాన్స్‌జెనిక్ విత్తనాలకు తాత్కాలిక రిజిస్ట్రేషన్ నిబంధన తొలగించారు.
- స్వయం-ధృవీకరణ (Self-Certification) నిబంధనను కూడా తొలగించారు.
- 2004 బిల్ లో ఉన్నట్లుగా రిజిస్టర్డ్ రకాలకు ఇచ్చే రిజిస్ట్రేషన్ గడువును కొన్ని సంవత్సరాలు తగ్గించారు.
- నేరాలకు శిక్షలను కొంచెం పెంచారు కానీ పార్లమెంటరీ స్థాయీ సమితి సిఫార్సు చేసినంతగా కాదు.
- సీడ్స్ బిల్లులోనే నష్టపరిహార కమిటీ (Compensation Committee) ఏర్పాటుకు ప్రతిపాదన చేశారు.

- కాకపొతే, విదేశీ ధృవీకరణ సంస్థలను గుర్తించేందుకు నోటిపై చేయవచ్చని అనుమతి ఇచ్చారు!

Draft Seeds Bill 2019::ముసాయిదా విత్తనాల బిల్లు 2019

- **Explicitly excluded Farmers from regulation, and also upholds the customary practices except sale of seed under a brand name. Excluded Farmer from the definition of a Producer (those who grow or organise the production of seed)**
- However, took back the definition of a Farmer to a more limited framework when compared to 2010 amendment
- Expanded the definition of Seed to include **Synthetic Seed** as well as cuttings/grafts/seedlings/tubers etc.
- Distinguished between Central Seed Varieties and State Seed Varieties. Exempts farmers' varieties from registration.
- **Increased the number of farmers in the Central Seed Committee**
- **Through State Seed Committee, gave greater autonomy to state governments for registering state seed varieties**
- **Exempted through a proviso that farmers are not required to register farmers' varieties**
- Concept of "**Deemed Registration**" brought in, instead of Provisional Registration.
- Reverted to Compensation clause which requires farmer to claim under Consumer Protection Act!
- Concept of "Seed Quality Monitoring Officers" brought in - Such Officers to be appointed by Central Govt and Seed Inspectors to be appointed by State Govt, both with same powers
- **Regulation of Sale Price in Emergent Situations with the state govt having authority to fix for state seed varieties**
- Self certification of seeds removed - only accredited certification agencies - foreign seed certification agencies may be notified
- **Specifically notes that import of transgenic varieties shall be subject to EPA or any other law in force**
- Penalties kept very low despite one more decade having passed

- **రైతులను స్పష్టంగా నియంత్రణ పరిధి నుంచి మినహాయించారు. బ్రాండ్ పేరుతో విక్రయించడం తప్ప మిగతా సాంప్రదాయ ఆచరణలను కాపాడారు. "విత్తన ఉత్పత్తిదారు (విత్తనాలను పండించేవారు లేదా వాటి ఉత్పత్తిని నిర్వహించేవారు)" అనే నిర్వచనం నుంచి రైతును పూర్తిగా తొలగించారు.**
- **అయితే, 2010 సవరణలతో పోలిస్తే రైతు నిర్వచనాన్ని మరింత పరిమితం చేశారు. విత్తనం నిర్వచనాన్ని విస్తృతం చేసి, సింథటిక్ విత్తనాలతో పాటు కత్తిరించిన కొమ్మలు, అంటుమొక్కలు, నారు, దుంపలు మొదలైనవి కూడా చేర్చారు.**
- **కేంద్ర విత్తన సమితిలో రైతుల సంఖ్యను పెంచారు.**
- **రాష్ట్ర విత్తన సమితి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు రాష్ట్ర రకాలను రిజిస్టర్ చేసేందుకు ఎక్కువ స్వయంప్రతిపత్తి ఇచ్చారు.**
- **రైతుల విత్తన రకాలను నమోదు చేసుకోవల్సిన అవసరం లేదని ప్రత్యేకంగా మినహాయింపు నిబంధన (proviso) జత చేశారు.**
- **రైతుల రకాలను రిజిస్టర్ చేయాల్సిన అవసరం లేదని ప్రత్యేకంగా మినహాయింపు నిబంధన (provison) జత చేశారు.**
- **తాత్కాలిక రిజిస్ట్రేషన్‌ను తొలగించి, బదులుగా "డీమ్డ్ రిజిస్ట్రేషన్" (Deemed Registration) భావన తీసుకొచ్చారు.**
- **పరిహారం విషయంలో మళ్లీ వెనక్కి తీసుకెళ్లారు – రైతు వినియోగదారుల రక్షణ చట్టం (కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్) కిందనే క్లెయిమ్ చేయాల్సి ఉంటుంది!**
- **"సీడ్ క్వాలిటీ మానిటరింగ్ ఆఫీసర్స్" (విత్తన నాణ్యతా పర్యవేక్షణ అధికారులు) అనే కొత్త భావన తీసుకొచ్చారు – ఇలాంటి అధికారులను కేంద్ర ప్రభుత్వం, సీడ్ ఇన్‌స్పెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వాలు నియమిస్తాయి; ఇరువురికీ ఒకే అధికారాలు.**
- **అత్యవసర పరిస్థితుల్లో విక్రయ ధరల నియంత్రణ – రాష్ట్ర రకాల ధరలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయించే అధికారం.**
- **స్వయం-ధృవీకరణ పూర్తిగా తొలగించారు – కేవలం గుర్తింపు పొందిన ధృవీకరణ సంస్థలు - విదేశీ ధృవీకరణ సంస్థలు మాత్రమే నోటిపై చేయవచ్చు.**
- **ట్రాన్స్‌జెనిక్ రకాల దిగుమతి ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ లేదా ఇతర చట్టాలకు లోబడి ఉంటుందని స్పష్టంగా పేర్కొన్నారు.**
- **మరో దశాబ్దం గడిచిపోయినా కూడా శిక్షలు / జరిమానాలు చాలా తక్కువగానే ఉంచారు.**

Now, Draft Seeds Bill 2025 at a time when “harmonisation” has become a mantra, especially to fulfil industry lobby demands.
Consolidation efforts are very clear for large players in Draft Seeds Bill 2025.
This draft Bill is being brought in, after other legislations have been successfully used for price control. And after other state level legislations have been enacted, or in an advanced stage of being created.

ప్రస్తుతం డ్రాఫ్ట్ సీడ్స్ బిల్ 2025 – “హార్మోనైజేషన్” (సామరస్యం) అనేది మంత్రంగా మారిన సమయంలో, ముఖ్యంగా పరిశ్రమ లాబీ డిమాండ్లను తీర్చేందుకు వస్తోంది. డ్రాఫ్ట్ సీడ్స్ బిల్ 2025లో పెద్ద కంపెనీలకు అనుకూలంగా కన్సాలిడేషన్ (ఏకీకరణ) ప్రయత్నాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి.

ధరల నియంత్రణకు ఇతర చట్టాలు ఇప్పటికే విజయవంతంగా ఉపయోగించబడిన తర్వాత, మరియు రాష్ట్రాలు తమ తమ స్థాయిలో విత్తన చట్టాలు అమలు చేయబడి/ (లేదా) రూపొందే ఆఖరి దశలో ఉన్న సమయంలో ఈ ముసాయిదా బిల్ కేంద్ర ప్రభుత్వం వైపు నుండి తీసుకొస్తున్నారు.

Draft Seeds Bill 2025 - Institutional Architecture::డ్రాఫ్ట్ సీడ్స్ బిల్లు 2025: సంస్థాగత రూపం యొక్కప్రతిపాదనలు

- **Central Seed Committee** - 27 members - advise governments on seed programming/planning; seed development, production, storage & processing; export & import of seeds; standards for registration, certification & seed testing; registration of national and state seed varieties and its enforcement - no specs provided for its working
- **Registration Sub-Committee** - no specs provided in the Bare Act - left to Central Seed Committee - to recommend kind or variety of seeds for registration after scrutiny of claims;
- **Other Sub-Committees** - no specs provided - only illustration given of Seed Certification Sub-Committee - can consist wholly of other persons outside the Central Seed Committee
- **State Seed Committee** - max. 15 members - specs left to the state government - to advise Registration Sub-Committee on registration of state seed varieties; advise state govt on registration of seed producers, seed processing units, seed dealers, distributor and plant nurseries; to maintain lists district-wise; seek information on stocks/prices/sales/other info etc.; advise state government on matters arising out of this Act
- **Registrar and other officers**, for registration of kind or varieties under the Act
- **Seed Certification Agencies** to be established by State Governments - Accreditation of Seed Certification Agencies
- An **Appellate Authority** - APPEALS TO BE TACKLED WITHIN THE CENTRAL SEED COMMITTEE - for state government decisions, an Appellate Authority (one to 3 members) to be set up and details left to Rules.
- **Central and State Seed Testing Laboratories** established
- **Seed Analysts** to be appointed by Central and State Govts in their respective labs
- **Seed Inspectors** to be appointed by State Governments

- **27 మంది సభ్యులతో కూడిన కేంద్ర విత్తన సమితి, విత్తన కార్యక్రమాలు/ప్రణాళికలు, విత్తన అభివృద్ధి, ఉత్పత్తి, నిల్వ మరియు ప్రాసెసింగ్; విత్తనాల ఎగుమతి & దిగుమతి; నమోదుకు ప్రామాణీకరణలు, ధృవీకరణ & విత్తన పరీక్షలు; జాతీయ మరియు రాష్ట్ర విత్తన రకాల నమోదు మరియు దాని అమలు వంటి బాధ్యతలు ఉంటాయి– దాని పనితీరుకు ప్రత్యేక నిబంధనలు బిల్లులో ఏమీ లేవు. వాటిని రూపొందించేది కూడా కేంద్ర విత్తన సమితి పైనే వదిలేసారు.**
- **నమోదు ఉప-సమితి – బేర్ యాక్ట్‌లో ప్రత్యేక నిబంధనలు లేవు – క్లెయిమ్‌లను పరిశీలించిన తర్వాత నమోదుకు**
- **ఇతర ఉప-సమితులు – ప్రత్యేక నిబంధనలు పేర్కొనబడలేదు – కేవలం విత్తన ధృవీకరణ ఉప-సమితి ఉదాహరణ మాత్రమే ఇచ్చారు – ఉప సమితి అనే పేరే కానీ ఇది కేంద్ర విత్తన సమితిలో లేని వ్యక్తులతో రూపొందించవచ్చు!**
- **రాష్ట్ర విత్తన సమితి – గరిష్టంగా 15 మంది సభ్యులు ఉండాలి – రాష్ట్ర విత్తన రకాల రిజిస్ట్రేషన్‌పై నమోదు ఉప-సమితికి సలహాలు; విత్తన ఉత్పత్తిదారులు, విత్తన ప్రాసెసింగ్ యూనిట్లు, విత్తన డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు మరియు మొక్కల నర్సరీల రిజిస్ట్రేషన్‌పై రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు; జిల్లా-వారీగా జాబితాలు నిర్వహించడం; స్టాక్‌లు/ధరలు/ విక్రయాలు/ఇతర సమాచారం కోసం సమాచారం తీసుకోవడం; ఈ చట్టం నుండి ఉద్భవించే విషయాలపై నిబంధనలు తయారు చేయడం వంటి బాధ్యతలు ఉంటాయి.**
- **చట్టం కింద విత్తన రకాలు లేదా విత్తన తరహాలు నమోదు కోసం రిజిస్ట్రార్ మరియు ఇతర అధికారులు.**
- **రాష్ట్ర ప్రభుత్వాలు విత్తన ధృవీకరణ సంస్థలను స్థాపించాలి – విత్తన ధృవీకరణ సంస్థలకు అక్రెడిటేషన్.**
- **అప్పీలేట్ అథారిటీ – అప్పీళ్ళను కేంద్ర విత్తన సమితిలోనే పరిష్కరించాలి! – రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలకు అప్పీలేట్ అథారిటీని (1 నుండి 3 సభ్యులు) ఏర్పాటు చేయాలి. తత్తిమ వివరాలను నిబంధనలకు వదిలేసారు.**
- **కేంద్ర మరియు రాష్ట్ర విత్తన పరీక్ష లాబ్స్ ను స్థాపించాలి.**
- **వారి సంబంధిత స్థాయిలలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు విత్తన విశ్లేషకులను నియమించాలి.**
- **రాష్ట్ర ప్రభుత్వాలు విత్తన తనిఖీ అధికారులను (Seed Inspectors) నియమించాలి.**

Schema for Quality Regulation : నాణ్యత నియంత్రణ విధానం

- All seed for sale to be registered, except farmers' varieties - No sale allowed without such registration; some registrations disallowed on some grounds too.
- All Producers and other players in the seed supply chain to be registered (NOT LICENSED, which is the terminology/concept from 2004 itself) - Producers don't include Farmers
- All such seed meant for trade by the producers and other players, has to conform to standards laid down for germination, genetic and physical purity, traits, seed health and any other standards, and containers have to conform to prescribed particulars including traceability linked to a Centralised Seed Traceability Portal of the Central Government. (Traceability provisions apply to NARS also)
- Seed Inspectors to collect samples in prescribed manner and send to Seed Analysts - can enter and search any place, with prior information to District Administration - it includes place of person selling seeds; place of conveying or delivering seed to a purchaser, and place of a purchaser/consignee; can examine any record and can seize if needed
- Some offences get taken cognisance of by authorised officials as adjudicating officers (Officer in singular); Courts can take cognisance only of complaints filed by Seed Inspectors

- రైతుల విత్తన రకాలు (Farmers' Varieties) మినహా, విక్రయానికి ఉద్దేశించిన అన్ని విత్తనాలు తప్పనిసరిగా నమోదు చేయాలి – నమోదు లేకుండా ఎటువంటి విక్రయం అనుమతించబడదు; కొన్ని నమోదులను కొన్ని కారణాల వల్ల నిరాకరించవచ్చు కూడా.
- విత్తన సరఫరా గొలుసులోని ఉత్పత్తిదారులు (Producers) మరియు ఇతరులందరూ తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలి (2004 నుంచే "లైసెన్స్" కాకుండా "రిజిస్ట్రేషన్" ప్రతిపాదన మాత్రమే). ఉత్పత్తిదారుల నిర్వచనంలో రైతులు ఉండరు.
- వాణిజ్యం కోసం ఉత్పత్తిదారులు మరియు ఇతరులు అమ్మే అన్ని విత్తనాలు, మొలకెత్తే సామర్థ్యం (germination), జన్యు మరియు భౌతిక శుద్ధత (genetic & physical purity), లక్షణాలు (traits), విత్తన ఆరోగ్యం (seed health) మరియు ఇతర ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. కంటైనర్లు నిర్దేశించిన వివరాలకు (పూర్తి ట్రేసబిలిటీతో సహా) అనుగుణంగా ఉండాలి – ఇది కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే సెంట్రలైజ్డ్ సీడ్ ట్రేసబిలిటీ పోర్టల్‌తో లింక్ అవుతుంది. (ట్రేసబిలిటీ నిబంధనలు జాతీయ వ్యవసాయ పరిశోధన వ్యవస్థ – NARS కూడా వర్తిస్తాయి).
- విత్తన తనిఖీ అధికారులు (Seed Inspectors) నిర్దేశించిన విధానం ప్రకారం నమూనాలు సేకరించి, విత్తన విశ్లేషకులకు (Seed Analysts) పంపాలి. జిల్లా యంత్రాంగానికి ముందస్తు సమాచారం ఇచ్చి ఎక్కడైనా గాలింపు చర్యలు చేపట్టవచ్చు – విత్తనాల అమ్మకాలు జరిగే స్థలం, కొనుగోలుదారుకు రవాణా చేసే లేదా అందించే స్థలం, కొనుగోలుదారు/రసీదుదారు స్థలం కూడా ఇందులో ఉన్నాయి. ఏ రికార్డైనా పరిశీలించవచ్చు, అవసరమైతే స్వాధీనం చేసుకోవచ్చు.
- ఈ బాధ్యత కోసం నియమించబడిన అధికారి (ఒక్క వ్యక్తి – Adjudicating Officer) కొన్ని రకాల నేరాలను గుర్తించి చర్యలు తీసుకోవచ్చు. కోర్టులు కేవలం విత్తన తనిఖీ అధికారులు దాఖలు చేసిన ఫిర్యాదుల ఆధారంగానే నేరాన్ని గుర్తించ వచ్చు.

“Farmer” in Draft Seeds Bill 2025 Vs. PPV&FR Act 2001. :: డ్రాఫ్ట్స్ సీడ్స్ బిల్లు వర్సెస్ PPV&FR చట్టంలో “రైతు"

- Sec. 1(2) Save as otherwise provided in this Act, it shall apply to .... **other than farmer**
- Sec.1(2)(l) Farmer means “any person who cultivates crops by cultivating the land himself; or cultivates crops by directly supervising the cultivation of land through any other person, with or without land ownership, and does not include any company, trader or dealer who engages in the procurement and sale of seeds on a commercial basis”
- Sec.1(2)(u) Producer means a person, group of persons, firm or organisation who grows or organises the production of seeds, **but does not include a farmer**
- Sec.13(1): No seed of any kind or variety **except farmers’ variety** and kind or variety produced exclusively for export purpose shall, for the purpose of sowing or planting by any person, be sold unless such kind or variety is registered in the manner referred to.....
- Sec.34 Offences and Punishment **shall not apply to farmers who sell or exchange seed produced by them on their own holdings**.

PPV&FR Act:

Sec.2(k) Farmer means any person who (i) cultivates crops by cultivating the land himself; or (ii) cultivates crops by directly supervising the cultivation of land through any other person; or (iii) conserves and preserves, severally or jointly, with any other person any wild species or traditional varieties and adds value to such wild species or traditional varieties through selection and identification of their useful properties.

Sec.2(l): Farmers’ Variety means a variety which (i) has been traditionally cultivated and evolved by the farmers in their fields; or (ii) is a wild relative or land race of a variety about which the farmers possess the common knowledge

👈

సెక్షన్ 1(2): ఈ చట్టంలో వేరే విధంగా పేర్కొన్నది తప్ప, ఈ చట్టం రైతులకు తప్ప మిగతా అందరికీ వర్తిస్తుంది.

సెక్షన్ 1(2)(l): రైతు అంటే – స్వయంగా భూమిని సాగు చేసుకుని పంటలు పండించే వ్యక్తి; లేదా భూమి యాజమాన్యం ఉన్నా లేకపోయినా, ఇతరుల ద్వారా సాగు చేయించి నేరుగా పర్యవేక్షించి పంటలు పండించే వ్యక్తి. వాణిజ్య ప్రాతిపదికన విత్తనాల సేకరణ మరియు విక్రయం చేసే కంపెనీ, వ్యాపారి లేదా డీలర్‌ను రైతుగా పరిగణించరు.

సెక్షన్ 1(2)(u): ఉత్పత్తిదారు (Producer) అంటే – విత్తనాలను పండించే లేదా విత్తన ఉత్పత్తిని నిర్వహించే వ్యక్తి/వ్యక్తుల సమూహం/సంస్థ/ఫర్మ్ – కానీ రైతులు ఇందులో చేరరు.

సెక్షన్ 13(1): రైతుల రకాలు మరియు కేవలం ఎగుమతి కోసం మాత్రమే ఉత్పత్తి చేసిన రకాలు తప్ప – ఏ రకమైన లేదా ఏ రకానికి చెందిన విత్తనమైనా, ఎవరైనా విత్తడం లేదా నాటడం కోసం విక్రయించాలంటే తప్పనిసరిగా చట్టంలో పేర్కొన్న విధానంలో నమోదు చేయించుకుని ఉండాలి.

సెక్షన్ 34: తమ సొంత పొలాల్లో పండించిన విత్తనాలను రైతులు విక్రయించినా లేదా మార్పిడి చేసినా వారికి నేరాలు మరియు శిక్షలు వర్తించవు.

👉

- **రైతు నిర్వచనం PPV&FR చట్టంలో ఉన్నట్లుగానే ఉండాలి (సెక్షన్ 2(k) & 2(l)).**
- **అదనంగా, ఈ నిర్వచనంలో స్పష్టంగా చేర్చాల్సినవి: రైతు/వ్యవసాయ ఉత్పత్తిదారుల సంస్థలు (Farmer Producer Organisations) – సహకార సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల కంపెనీలు, స్వయం-సహాయక సంఘాలు (SHGs), సామూహిక విత్తన బ్యాంకులు (Community Seed Banks) మొదలైనవి కూడా ఉండాలి. వీటిలోని సభ్యుల్లో కనీసం 75% మంది ప్రభుత్వ ధృవీకరణ మద్దతుతో ఇతర రైతుల కోసం విత్తనాలు ఉత్పత్తి చేస్తూ ఉండాలి; మార్కెట్ పరిమాణం (market size) మరియు భౌగోళిక విస్తరణ (geographical spread)పై గరిష్ఠ పరిమితి (ceiling) కాలానుగుణంగా సవరించబడే ప్రమాణాల ప్రకారం నిర్ణయించబడాలి.**
- **ఈ విధంగా చేర్చడం వల్ల:**
- **నిజమైన రైతు-ఆధారిత సంస్థలు మాత్రమే “రైతు” హోదా పొంది, చట్టం పరిధి నుంచి మినహాయింపు పొందగలవు.**
- **కార్పొరేట్‌లు లేదా పెద్ద వ్యాపార సంస్థలు ఈ మినహాయింపును దుర్వినియోగం చేయకుండా అడ్డుకుంటుంది.**

👈

- **PPV&FR యాక్ట్‌లోని నిర్వచనాలు (సూచన కోసం):**
- **సెక్షన్ 2(k): రైతు అంటే – (i) స్వయంగా భూమి సాగు చేసి పంటలు పండించే వ్యక్తి; లేదా (ii) ఇతరుల ద్వారా సాగు చేయించి నేరుగా పర్యవేక్షించే వ్యక్తి; లేదా (iii) స్వయంగా కాని, ఇతరులతో కలిసి కాని అడవి జాతులు లేదా సాంప్రదాయ రకాలను సంరక్షించి, ఎంపిక చేసి, వాటి ఉపయోగకరమైన లక్షణాలను గుర్తించి విలువను జోడించే వ్యక్తి..**
- **సెక్షన్ 2(l): రైతుల రకం అంటే – (i) రైతులు తమ పొలాల్లో సాంప్రదాయంగా పండించి, అభివృద్ధి చేసిన రకం; లేదా (ii) రైతులకు బాగా తెలిసున్న (సాధారణ జ్ఞానం ఉన్న) అటవీ సంబంధిత లేదా స్థానిక భూ జాతి రకం (landrace).**

Farmer definition should be similar to what is in the PPV&FR Act.

It should explicitly cover Farmer Producer Organisations (Cooperatives, Producer Companies, SHGs, Community Seed Banks) with at least 75% of the members producing seed for other farmers with Government Certification support, with ceiling fixed on market size and geographical spread as per criteria revised from time to time

Draft Seeds Bill 2025 : ముసాయిదా విత్తనాల బిల్లు 2025

Red Flag 1:

No Compensation provisions for farmers incurring losses due to spurious, sub-standard and misbranded seed. This is a step back from the 2010 Amendments to the 2004 Seeds Bill

Red Flag 2:

Objective of the Bill says: A Bill to provide for regulating the quality of seeds for sale and import, **to facilitate production and supply of quality seeds** and for matters connected therewith or incidental thereto.

- *You don't need a statute to facilitate production and supply of quality seeds! A scheme or program will do.*
- *No mention is made about regulation related to Price of seed, in the objective of the Bill.*

Red Flag 3:

Sec.1(2) proviso: Provided that nothing contained in this Act shall restrict the right of the farmer to grow, sow, re-sow, save, use, exchange, share or sell his farm seeds ***of kind or variety registered under this Act***, except when he sells such seed or planting material under a brand name.

- *If some Producer does not register, that should not in any way prevent farmers rights over any seed, to grow, sow, re-sow, save, use, exchange, share or sell seeds, and the proviso of Seeds Bill 2025 has to reflect the exact wording that is contained in the PPV&FR Act 2001's Sec.39(1)(iv) verbatim. After all, those are rights enshrined in a law, and not just an exemption as framed here.*

హెచ్చరిక 1

రైతులకు నకిలీ, నాసిరకం, తప్పుడు బ్రాండ్ పేరుతో వచ్చిన విత్తనాల వల్ల నష్టం జరిగితే ఎటువంటి నష్ట పరిహార నిబంధనలు లేవు. ఇది 2004 విత్తనాల బిల్లుకు 2010 లో జరిగిన సవరణల నుండి ఒకడుగు వెనక్కి పోవడమే.

హెచ్చరిక 2

బిల్ యొక్క ఉద్దేశ్యం (Objective) ఇలా ఉంది:

విక్రయానికి మరియు దిగుమతికి విత్తనాల నాణ్యతను నియంత్రించడం, నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి మరియు సరఫరాను సులభతరం చేయడం, మరియు దానికి సంబంధించిన లేదా అనుబంధ విషయాల కోసం ఒక చట్టం."

1. **నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి & సరఫరాను "సులభతరం చేయడం" కోసం చట్టం అవసరం లేదు! ఒక స్కీమ్ లేదా కార్యక్రమం చాలు.**
2. **బిల్లు యొక్క ఉద్దేశ్యంలో విత్తనాల ధర నియంత్రణ గురించిన ప్రస్తావనే లేదు. ఇది పూర్తిగా పరిశ్రమ అనుకూల దృక్కోణం.**

హెచ్చరిక 3

సెక్షన్ 1(2) : "ఈ చట్టం కింద నమోదైన ఏ రకమైన లేదా తరహా వ్యవసాయ విత్తనాలను తాను పండించడం, విత్తడం, నాటడం, నిల్వ చేసుకోవడం, ఉపయోగించడం, మార్పిడి చేయడం, పంచుకోవడం లేదా విక్రయించడం అనే రైతు హక్కును ఈ చట్టంలోని ఏ అంశమూ ఏ విధంగానూ నిరోధించదు – బ్రాండ్ పేరుతో విక్రయిస్తే తప్ప."

సమస్య:

ఏ ఉత్పత్తిదారుడైనా నమోదు చేసుకోకపోతే ఆ విత్తనంపైన రైతుల హక్కులను (పండించడం, విత్తడం, నాటడం, నిల్వచేయడం, మార్పిడి చేయడం, పంచుకోవడం లేదా విక్రయించడం వంటి హక్కులను) నిరోధించే ప్రమాదం కనబడుతోంది. నిజానికి, మన రైతులకు వున్న చట్టపరమైన హక్కు రిజిస్ట్రేషన్ మీద ఆధార పడి లేదు. ఆ హక్కు ప్రతి విత్తనం మీద! విత్తనాల బిల్లు 2025 PPV&FR చట్టం 2001 యొక్క సెక్షన్ 39(1)(iv) లోని పదజాలంలో ఉన్న పదాలను యథాతథంగా ప్రతిబింబించాలి. అన్నిటికంటే ముఖ్యంగా, అవి కేవలం ఇక్కడ పేర్కొన్న మినహాయింపులు మాత్రమే కాదు, అవి చట్టంలో పొందుపరచబడిన / చట్టబద్ధంగా హామీ ఇవ్వబడిన హక్కులు.

Draft Seeds Bill 2025 : ముసాయిదా విత్తనాల బిల్లు 2025

Red Flag 4

Sec. 22 - **Regulation of Sale Price only in emergent situation, that too as optional by Central Government (“may”)** -

Why not for all seeds meant for sale, within a price range? Why not give the power to state governments as was available under Sec.27 (b) in the Draft Seeds Bill of 2019?

హెచ్చరిక 4

సెక్షన్ 22 – విక్రయ ధరల నియంత్రణ కేవలం “అత్యవసర పరిస్థితుల్లో” మాత్రమే, అది కూడా కేంద్ర ప్రభుత్వం “చేయవచ్చు” (may) అనే ఐచ్ఛిక అధికారంగా ఉంది.

ఒక ధరల పరిధిలో, అమ్మకానికి ఉన్న అన్ని విత్తనాలకూ ఇది ఎందుకు వర్తింపచేయకూడదు? 2019 ముసాయిదా విత్తన బిల్‌లోని సెక్షన్ 27(b)లో పేర్కొన్న విధంగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఎందుకు అధికారాన్ని ఇవ్వకూడదు?

Red Flag 5

Accreditation of ***“Any Other Organisations”*** to carry out certification - will this lead to **self-certification**, which was there in Seeds Bill 2004 (Sec.24 (1))?

Sec.25 - Grant of Certificate by Seed Certification Agency is upon “***such enquiry as it thinks fit and after satisfying itself*** that the seed to which the application relates conforms to the Indian Minimum Seed Certification Standards”

No standards being laid down about the basis for Seed Certification ! Most Seed in India is truthfully labeled in any case, while Certification is voluntary. Now, Certification will be absolutely undependable.

హెచ్చరిక 5

సెక్షన్ 24 & 25 – “ఏ ఇతర సంస్థలకైనా” (Any Other Organisations) ధృవీకరణ / అక్రెడిటేషన్ ఇవ్వవచ్చు → ఇది 2004 విత్తన బిల్ (సెక్షన్. 24 (1)) లో ఉన్న స్వీయ-ధృవీకరణ (self-certification)కు దారితీస్తుందా?

సెక్షన్.25 – దీని ప్రకారం విత్తన ధృవీకరణ సంస్థ ద్వారా ధృవీకరణ పత్రం మంజూరు చేయడం అనేది “తను సరైనదని భావించిన విధంగా విచారణ చేసిన తర్వాత మరియు దరఖాస్తుకు సంబంధించిన విత్తనం భారతీయ కనీస విత్తన ధృవీకరణ ప్రమాణాలకు లోబడి ఉందని సంతృప్తి చెందిన తర్వాత” జరుగుతుంది.

విత్తన ధృవీకరణకు ప్రాతిపదికగా ఎటువంటి ప్రమాణాలు నిర్దేశించబడలేదు! సర్టిఫికేషన్ నిర్దేశించిన విధానాలు మరియు నిబంధనల ప్రకారం మాత్రమే ఉండాలని కట్టుదిట్టం చేయబడడం లేదు. ఏదేమైనా, భారతదేశంలో చాలా విత్తనాలు నిజవివరణ (truthfully labeled)తోనే అమ్మబడుతున్నాయి, ధృవీకరణ స్వచ్ఛందం. ఇప్పుడిక, ధృవీకరణ పూర్తిగా ఆధారపడలేనిదిగా / నమ్మశక్యం కానిదిగా మారుతుంది.

Red Flag 6

Recognition of Seed Certification Agencies established in territory outside India (Sec.27) -

Where is the need for it and why has this been put in? Where will they do the certification procedures and what is their oversight on actual seed production here in India? Sec.43(2)(zg) is related to this.

హెచ్చరిక 6

సెక్షన్ 27 – భారతదేశం బయట ఉన్న విత్తన ధృవీకరణ సంస్థలకు గుర్తింపు (Recognition of foreign seed certification agencies)

దీని అవసరం ఏమిటి? దీనిని ఇప్పుడు ఎందుకు తెచ్చారు? విదేశీ ఏజెన్సీలు భారతదేశంలో ఉత్పత్తి అయ్యే విత్తనాల ధృవీకరణను ఎక్కడ, ఎలా చేస్తాయి? భారత్‌లో నిజమైన ఉత్పత్తి ప్రక్రియపై వారి పర్యవేక్షణ, నియంత్రణ ఏమిటి? సెక్షన్ 43(2)(zg) దీనికి సంబంధించినదే. ఇది స్పష్టంగా మల్టీనేషనల్ కంపెనీలకు విదేశీ ధృవీకరణ ఏజెన్సీల ద్వారా సులభ మార్గం తెరవడం

Draft Seeds Bill 2025 :: ముసాయిదా విత్తనాల బిల్లు 2025

Red Flag 7

State government authority being trampled through **Sec. 17(8)** with MNCs and big corporates registered directly by Central Govt with state Govts having no over-ruling power. It is being quaintly called "accreditation"!!

Sec.22 does not give power to state governments to regulate seed sale price for their jurisdiction.

Sec.24 does not allow state government to accredit seed certification agency without prior approval of Central Govt.

Sec. 38(1) gives powers to Central Govt to give directions to any state government and 38(3) makes decision of Central Govt as final, on whether a question is one of policy or not.

Sec. 41 provides for this Act to have an overriding effect.

Sec.43 is about the Central Govt's Power to make Rules, including on the same spaces left for State Government in this Bill.

Red Flag 8

Sec.17(8)(a) brings into a statutory provision, ***"promote ease of doing business" - "a merit-based, transparent Central Accreditation System for companies operating in multiple states. Companies accredited under such a system shall be deemed to be registered under this section from the date of grant of accreditation"*** !!!

Why and since when has "Ease of Doing Business" become a legal entitlement for the corporate sector?? That too in a Bill whose very raison d'être is to protect farmers' interests. Otherwise, there is no need for a regulatory law at all! Registration through Accreditation is also a novel red carpet treatment being provided to big corporations. WHY? What has the government done so far to protect and strengthen community seed sector in India?? Why this bias?

హెచ్చరిక 7

సెక్షన్ 17(8) ద్వారా మల్టీనేషనల్ కంపెనీలు (MNCs) మరియు పెద్ద కార్పొరేట్‌లు కేంద్ర ప్రభుత్వం ద్వారా నేరుగా రిజిస్టర్ చేయించుకునేలా చేసి, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి అధికార పరిమితి (over-ruling power) లేకుండా తొక్కేస్తోంది. దీనిని విచిత్రంగా "అక్రెడిటేషన్" అని పిలుస్తున్నారు!! సెక్షన్ 22: రాష్ట్ర ప్రభుత్వాలకు తమ పరిధిలో విత్తన విక్రయ ధరలను నియంత్రించే అధికారం ఇవ్వడం లేదు. సెక్షన్ 24: కేంద్ర ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలు విత్తన ధృవీకరణ సంస్థలకు అక్రెడిటేషన్ ఇవ్వలేవు. సెక్షన్ 38(1): ఏ రాష్ట్ర ప్రభుత్వానికైనా ఆదేశాలు ఇచ్చే అధికారాన్ని కేంద్ర ప్రభుత్వానికి ఇస్తుంది. సెక్షన్ 38(3): ఒక ప్రశ్న విధానపరమైనదా కాదా అనే దానిపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయమే తుది నిర్ణయంగా మారుస్తుంది. సెక్షన్ 41: ఈ చట్టం అన్ని ఇతర చట్టాలపై ప్రభావం చూపుతుంది. సెక్షన్ 43: కేంద్ర ప్రభుత్వానికి రూల్స్ రూపొందించే అధికారం – ఈ బిల్‌లో పరిమిత స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వాలకు వదిలిన అంశాలపై కూడా!

ఇది ఫెడరల్ సిస్టమ్‌ను బలహీనపరచి, కేంద్రానికి పూర్తి ఆధిపత్యం ఇవ్వడం. రాష్ట్రాల స్థానిక అవసరాలు, వైవిధ్యత (diversity) పూర్తిగా అవగాహనకు రావు. వాస్తవానికి, విత్తన నాణ్యత లేక రైతులు నష్టపోతే, ఆ భారం రాష్ట్ర ప్రభుత్వం మీదనే!

హెచ్చరిక 8

సెక్షన్ 17(8)(a) ద్వారా చట్టబద్ధంగా చేర్చారు: "వ్యాపార సులభతరం (promote ease of doing business)" – "ఎక్కువ రాష్ట్రాల్లో పనిచేసే కంపెనీలకు మెరిట్-ఆధారిత, పారదర్శక కేంద్ర అక్రెడిటేషన్ వ్యవస్థ. ఈ వ్యవస్థ కింద అక్రెడిటేషన్ ఇవ్వబడిన కంపెనీలు ఆ తేదీ నుండి ఈ సెక్షన్ కింద రిజిస్టర్ అయినట్లు పరిగణించబడతాయి!!!"

"సులభతర వ్యాపార నిర్వహణ" (Ease of doing business) ఎప్పటి నుండి, ఎందుకు కార్పొరేట్ సెక్టార్‌కు చట్టబద్ధ హక్కు అయింది?? అదికూడా రైతుల ప్రయోజనాలను కాపాడటమే ప్రధాన ఉద్దేశ్యమైన బిల్లులో. అలాకానప్పుడు, నియంత్రణ చట్టం అవసరమే లేదు! అక్రెడిటేషన్ ద్వారా నమోదు అనేది పెద్ద బహుళ జాతి సంస్థలకు అందమైన ఎర్ర తివాచీ పరిచినట్లే. ఇది ఎందుకు? భారతదేశంలో సామూహిక విత్తన రంగం (community seed sector)ను కాపాడటానికి, బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఇప్పటివరకు ఏమి చేసింది?? ఎందుకీ పక్షపాతం (bias)?

వాస్తవాలు: ప్రభుత్వం డ్రాఫ్ట్ బిల్‌లో "ఈజ్ ఆఫ్ డుయింగ్ బిజినెస్"ను చట్టంలో చేర్చడం ద్వారా, మైనర్ ఆఫెన్స్‌లను డీక్రిమినలైజ్ చేసి, కంప్లయన్స్ భారాన్ని తగ్గించడం మొదలైనవి ప్రోపోజ్ చేసింది. ఇది సీడ్ ఇండస్ట్రీ యొక్క డిమాండ్ (FSII నుండి) – వారు చట్టపరమైన భారాన్ని ₹800 కోట్లు తగ్గించాలని, "వన్ నేషన్ వన్ లైసెన్స్" కోరారు. కానీ సామూహిక విత్తన రంగం (FPOs, మహిళా సీడ్ కలెక్టివ్స్, ట్రెడిషనల్ సీడ్-సేవింగ్ నెట్‌వర్క్స్ కోసం ఈ ముసాయిదా బిల్లులో ఏమీ లేదు. ఈ బిల్ వీటిని "కమర్షియల్ ఎంటిటీలు"గా క్లాసిఫై చేసి, పెద్ద కంపెనీల్లా బ్యూరోక్రటిక్, డిజిటల్ కంప్లయన్స్ కు గురి చేయబోతోంది.

Draft Seeds Bill 2025 :: ముసాయిదా విత్తనాల బిల్లు 2025

Red Flag 9:

Seed Inspectors have power to collect samples from only 3 places - from any person selling such seed; any person who is conveying/delivering/ preparing to deliver seed to a purchaser or consignee; **a purchaser or consignee after delivery of such seed to him !**

Does not explicitly mention the premises or places associated with registered producers, processing units, seed dealers, distributors, plant nurseries. Why are the original culprits being let off, while dealers/transporters/and even farmers who are seed purchasers being brought under Seed Inspectors' sample-collection, raiding, sealing, seizing powers?

Red Flag 10:

Sec. 28 for Review and Appeals: ***Where in the 2010 version, there was an Appellate Authority being set up by the Central Govt, now appeals have to be made to the Central Seed Committee to review its own decisions! This is not a sound statutory principle, even though this becomes the problem mainly of seed industry registrants. For aggrieved parties for state government decisions, an Appellate Authority is to be appointed***

హెచ్చరిక 9

సెక్షన్ 26లో విత్తన తనిఖీ అధికారులకు కేవలం మూడు ప్రదేశాలనుండి మాత్రమే నమూనాలు సేకరించే అధికారం ఇచ్చారు: 1. విత్తనాలు అమ్ముతున్న వ్యక్తి వద్ద; 2. కొనుగోలుదారుడు/రసీదుదారుడికి రవాణా చేస్తున్న / అందించబోతున్న వ్యక్తి వద్ద; 3. విత్తనాలు అందిన తర్వాత కొనుగోలుదారుడు/ రసీదుదారుడి వద్ద

స్పష్టంగా పేర్కొనని విషయాలు: - రిజిస్టర్డ్ ఉత్పత్తిదారుల (Producers) ప్రాంగణం - విత్తన ప్రాసెసింగ్ యూనిట్లు - విత్తన డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ప్లాంట్ నర్సరీలు

డీలర్లు, రావాణాదారులు, విత్తనాల కొనుగోలుదారులైన రైతులను కూడా విత్తన తనిఖీ అధికారుల (నమూనా సేకరణ, దాడులు చేయడం, మూసేయడం, స్వాధీనం చేసుకునే) అధికారాల కిందికి తీసుకువస్తున్నారు కానీ, అసలు నేరస్థులను ఎందుకు వదిలేస్తున్నారు?

పరిణామం: నకిలీ/నాసిరకం విత్తనాలకు నిజమైన మూలం (original culprits) అయిన పెద్ద ఉత్పత్తిదారులు, ప్రాసెసింగ్ యూనిట్లు ఈ తనిఖీ నుంచి సురక్షితంగా తప్పించుకునే అవకాశం ఉంది. కానీ చిన్న డీలర్లు, రవాణాదారులు, మరి ముఖ్యంగా విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు కూడా రైడ్, సీజ్, సీలింగ్ పవర్‌కు లోనవుతారు! ఇది రైతులను, చిన్న వ్యాపారులను హడలెత్తించే చట్టంగా మారుతుంది – పెద్ద కంపెనీలకు మాత్రమే రక్షణ.

హెచ్చరిక 10

సెక్షన్ 28 – సమీక్ష & అప్పీల్స్: 2010 సవరణల్లో: కేంద్ర ప్రభుత్వం ఒక స్వతంత్ర అప్పీలేట్ అథారిటీని ఏర్పాటు చేయాల్సి ఉండేది. 2025 ముసాయిదా ప్రకారం: కేంద్ర విత్తన సమితి తన సొంత నిర్ణయాలను తానే సమీక్షించుకోవాలి! రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా మాత్రమే ఒక అప్పీలేట్ అథారిటీ ఏర్పాటు చేయవచ్చు (అది కూడా రూల్స్‌లో వివరాలు రాస్తారట!).

ఇది చట్ట సూత్రాలకు పూర్తి వ్యతిరేకం – "నీవే న్యాయమూర్తివి, నీవే న్యాయాధిపతివి" అన్నట్లు ఉంది. పారదర్శకత, న్యాయం పూర్తిగా దెబ్బతింటుంది. కేంద్ర స్థాయి నిర్ణయాలపై న్యాయం కోసం ఎవరూ ఎక్కడికీ వెళ్లలేరు – కేంద్ర విత్తన సమితి తనకు తానే జడ్జి అవుతుంది. ఇది అధికార దుర్వినియోగానికి తలుపులు తెరుస్తుంది.

Draft Seeds Bill 2025 :: ముసాయిదా విత్తనాల బిల్లు 2025

Red Flag 11:

Sec.33 - Import of Seed mentions only Plant Quarantine Order of 2003, *but not EPA 1986 or Foreign Trade Regulation Act. This is a clear change from how this was framed in 2019 Bill.*

Equally importantly, import will be permitted based on registration that may be granted on the basis of information furnished by importer of results of multi-locational trials conducted in the exporting country!!!

Sec.33(2) also allows import to be permitted of an unregistered kind or variety for "trial purposes". What is "trial" other than research that is already mentioned?

Red Flag 12:

Central Seed Committee given a lot of space to frame its own "sub-committees", including wholly from outside, and to frame its own procedures for functioning. *Is that sound, or will the composition of the Committee ensure that it is workable? Other similar regulatory statutes have those procedures in the bare Act itself.*

హెచ్చరిక 11

సెక్షన్ 33 – విత్తనాల దిగుమతి

2019 బిల్‌లో ఉన్నట్లుగా 1986 పర్యావరణ పరిరక్షణ చట్టం (Environment Protection Act 1986) లేదా విదేశీ వాణిజ్య నియంత్రణ చట్టం (Foreign Trade (Development & Regulation Act)లను పూర్తిగా తొలగించి, కేవలం Plant Quarantine Order 2003 మాత్రమే పేర్కొన్నారు. ఇది జీవఆరోగ్యం & బయోసేఫ్టీ నియంత్రణలను బలహీనపరుస్తుంది.

దిగుమతి అనుమతి ఇవ్వడానికి కీలక ప్రమాణం: దిగుమతిదారుడు సమర్పించే సమాచారం ఆధారంగా లేదా ఎగుమతి చేసే దేశంలో జరిపిన బహుళ ప్రాంతాలలో జరిపిన పరీక్షల (మల్టీ-లొకేషనల్ ట్రయల్స్) ఫలితాల ఆధారంగా రిజిస్ట్రేషన్ ఇవ్వవచ్చు! భారతదేశంలో ఎటువంటి అడాప్టబిలిటీ టెస్టింగ్ అవసరం లేదు. ఇది భారత వ్యవసాయ-వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉంటుందని ఎలా హామీ ఇవ్వగలరు?

సెక్షన్ 33(2): రిజిస్టర్ కాని రకాలను కూడా "పరీక్షా ప్రయోజనాల" (trial purposes) కోసం దిగుమతి చేసుకునేందుకు అనుమతిస్తుంది. "ట్రయల్" అంటే ఏమిటి? ఇప్పటికే "research" అని ఒక కేటగిరీ ఉంది కదా! ఇది బయోసేఫ్టీ రూల్స్‌ను బైపాస్ చేసి, వాణిజ్య దిగుమతులకు బ్యాక్‌డోర్ ఎంట్రీ ఇవ్వడమే.

ఫలితం: జీఎంఓ లేదా ఇతర ట్రాన్స్‌జెనిక్ రకాలు భారతదేశంలో ఎటువంటి స్థానిక పరీక్ష లేకుండా రావచ్చు – ఇది 2004 బిల్‌లోని ప్రొవిజనల్ రిజిస్ట్రేషన్ కంటే కూడా ఘోరం.

హెచ్చరిక 12

కేంద్ర విత్తన సమితి (Central Seed Committee)కి అపార స్వేచ్ఛ —— సబ్-కమిటీలను ఏర్పాటు చేసుకోవడం – పూర్తిగా సమితి వెలుపలి వ్యక్తులతో కూడా సాధ్యం —— స్వయంగా తన పని తీరు నియమాలు (procedure) తానే రూపొందించుకోవడం !

ఇది సమంజసమేనా? ఇలాంటి ఇతర నియంత్రణా చట్టాలలో అటువంటి విధానాలను బేర్ యాక్ట్ లోనే పెట్టడం జరిగింది. మరి ఈ బిల్లులో ఎందుకు పెట్టలేదు?

ఇతర నియంత్రణ చట్టాలలో (FSSAI, CDSCO, BIS మొదలైనవి) బేర్ యాక్ట్‌లోనే కమిటీల పనితీరు, కంపోజిషన్, కోరమ్, పారదర్శకత నియమాలను స్పష్టంగా రాసి ఉంటాయి.

ఇక్కడ అలాంటివి ఏమీ లేవు → సమితి ఎవరినైనా ఎప్పుడైనా ఎలాగైనా పని చేయించుకోవచ్చు. ఇది పారదర్శకత, జవాబుదారీతనం, స్థిరత్వాన్ని పూర్తిగా నాశనం చేస్తుంది.

ఈ "స్వయం-నియంత్రణ" హక్కుతో సమితి తనకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

Draft Seeds Bill 2025 :: ముసాయిదా విత్తనాల బిల్లు 2025

Red Flag 13

Sec.34 - "trivial offence" - *In a statute, you cannot have something labeled as "trivial" offence! Why should "failure to affix label on the seed packet" be categorised as Trivial Offence when lakhs of rupees of trade of illegal HT Cotton seeds is happening right now? Trivial Offences are to be dealt with, with a written notice for rectification, and penalty of fifty thousand rupees within a period of three years.*

Cognisance of Offences by **an Adjudicating Officer**, notified by Central/State Govts/UT administration as the case may be, who holds an inquiry and imposes penalty. **IS THIS GOOD ENOUGH, either for Farmer or Industry?**

Punishment is simply not proportionate to the damage caused and the profits minted by many fly-by-night operators. Without deterrent punishment, how can farmers' interests be protected (sec.34 ranges from notices/50000 rupees to thirty lakh rupees, or imprisonment of upto 3 years.

Cancellation of Dealer registration is put into the Offences, but not punishment for other players in the seed supply chain!

Compounding of Offence built in, but not black-listing.

Sec.36. Forfeiture of Property after conviction, which is in fact limited to Seed in respect of which contravention has been committed, is to be forfeited to the Central Govt., for some reason. (Not to be destroyed by the state govt etc.)

హెచ్చరిక 13

సెక్షన్ 34 – నేరాలు & శిక్షలు (అత్యంత బలహీనమైన, భయం లేని నిబంధనలు) : "Trivial Offence" అనే పదం చట్టంలోనే ఉండడం: చట్టంలో "తేలికైన నేరం" అని రాయడం అసలు సరైనది కాదు. ఉదాహరణ: "లేబుల్ అంటించకపోవడం"ను trivial offenceగా చూపారు. ఇప్పుడు దేశంలో లక్షల కోట్ల రూపాయల అక్రమ హెర్బిసైడ్ టాలరెంట్ (HT) కాటన్ విత్తనాల వ్యాపారం జరుగుతోంది – ఇది కూడా లేబుల్ లేకుండానే జరుగుతోంది! ఈ "trivial offence"కి శిక్ష: రాతపూర్వక నోటీసు + 3 సంవత్సరాల్లో గరిష్టంగా ₹50,000 జరిమానా. ఇది ఏమాత్రం భయం కలిగించదు.

శిక్షలు పూర్తిగా బలహీనంగా ఉన్నాయి : గరిష్ట జరిమానా: ₹30 లక్షలు; గరిష్ట జైలు: 3 సంవత్సరాలు . ఇవి నకిలీ విత్తనాలతో రైతులు పొందే నష్టాలతో, రాత్రికి రాత్రే తయారయ్యే (ఫ్లై-బై-నైట్) కంపెనీలు గడించే లాభాలతో పోలిస్తే **చిల్లర మాత్రమే. భయం లేకపోతే నకిలీ విత్తనాల వ్యాపారం ఆగదు.**

కీలక లోపాలు: డీలర్ రిజిస్ట్రేషన్ రద్దు మాత్రమే నేరంగా చూపారు. ఉత్పత్తిదారులు (Producers), ప్రాసెసర్లు, పెద్ద కంపెనీల రిజిస్ట్రేషన్/అక్రెడిటేషన్ రద్దు ఎక్కడా లేదు. నేరాలకు కాంపౌండింగ్ (జరిమానాతో సరిపెట్టుకోవడం) సౌలభ్యం ఉంది కానీ బ్లాక్-లిస్టింగ్ లేదు → ఒకసారి జరిమానా కట్టి మళ్లీ అదే పని చేయవచ్చు. సెక్షన్ 36: స్వాధీనం చేసిన విత్తనాలు రాష్ట్ర ప్రభుత్వం నాశనం చేయకుండా, కేంద్ర ప్రభుత్వానికి ఫార్ఫెట్ అవుతాయి!

నేరాలు గుర్తించే విధానం: సీడ్ ఇన్స్పెక్టర్ ఫిర్యాదు లేకుండా కోర్టు కేసు తీసుకోదు!! చాలా నేరాలు "Adjudicating Officer" (కేంద్ర/రాష్ట్ర నోటిపై చేసిన ఒక్క అధికారి) వద్దకే వెళ్తాయి – కోర్టుకు వెళ్లే అవకాశం దాదాపు లేదు. ఇది రైతులకు న్యాయం దక్కే మార్గాన్ని దాదాపు మూసేసినట్లే. కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వాలు / కేంద్రపాలిత ప్రాంతాల యంత్రాంగం ద్వారా కేసును బట్టి నోటిపై చేయబడిన న్యాయ నిర్ణేత అధికారి ద్వారా నేరాల గుర్తింపు, విచారణ జరిపి జరిమానా విధిస్తారు. ఇది రైతుకు కానీ లేదా పరిశ్రమకు కానీ సరిపోయేదేనా / సముచితమైనదేనా?

సారాంశం:

శిక్ష అనేది చాలా మంది రాత్రికి రాత్రే తయారయ్యే ఆపరేటర్ల ద్వారా జరిగిన నష్టానికి, వారు సంపాదించిన లాభాలకు అస్సలు సరితూగదు. నిరోధించగలిగే అంతటి శిక్ష లేకుండా రైతుల ప్రయోజనాలు ఎలా కాపాడబడతాయి?

Draft Seeds Bill 2025 :: ముసాయిదా విత్తనాల బిల్లు 2025

Red Flag 14

Concept of **"Deemed Provisionally Registered"** brought in through Sec.13(1)(a) and then registered within a period of three years. Actual registration procedure under Sec.14(1) is bringing in the concept of **"safety to the human beings and animals"** -

UNCLEAR WHY? Is this a segue to moving away from EPA regulation of gene technologies?

*And instead of referring to Rules and Regulations that will determine how the safety assessment will be done, Sec.14 simply says, "Registration Sub-Committee may, **after such enquiry as it deems fit and after satisfying itself** that the kind or variety to which the application relates conforms to the claims made by any person or by the seller as regards to the efficacy of the kind or variety, or its safety to the human beings and animals, may recommend to register the kind or variety".*

If this is about GMOs regulation, it is a clear conflict of interest, to have the regulator with the Agri Ministry

హెచ్చరిక 14

సెక్షన్ 13(1)(a): దరఖాస్తు చేసిన తర్వాత వెంటనే "డీమ్డ్ ప్రొవిజనల్ రిజిస్ట్రేషన్" ఆటోమాటిక్‌గా వచ్చేస్తుంది. తర్వాత 3 సంవత్సరాల్లో పూర్తి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ఇది 2004 బిల్‌లో ఉన్న "Provisional Registration"ను మళ్లీ తిరిగి తెచ్చినట్లే, కానీ ఇప్పుడు మరింత దారుణంగా "డీమ్డ్" అని ఆటోమాటిక్ చేశారు.

సెక్షన్ 14(1)లో "safety to human beings and animals" అనే పదాలు ప్రవేశ పెట్టారు. ఇప్పటివరకు జీఎంఓ/జన్యు సాంకేతికతల బయోసేఫ్టీ నియంత్రణ Environment Protection Act 1986 & Rules1989 కింద జరుగుతోంది. ఇప్పుడు వ్యవసాయ మంత్రిత్వశాఖ కింది రిజిస్ట్రేషన్ సబ్-కమిటీకి "human beings and animalsకు సేఫ్టీ" గురించి నిర్ణయించే అధికారం ఇస్తున్నారా? ఇది EPA/GEAC నియంత్రణ నుంచి జీఎంఓలను బయటకు తీసుకువచ్చి, వ్యవసాయ మంత్రిత్వశాఖకు బదిలీ చేసే ప్రయత్నమా? ఎలాంటి ప్రమాణాలు సెక్షన్ 14లో రాయలేదు. కేవలం: "రిజిస్ట్రేషన్ సబ్-కమిటీ తనకు తోచిన విధంగా విచారణ చేసి, తృప్తి పడితే రిజిస్టర్ చేయమని సిఫార్సు చేయవచ్చు." ఇది జీఎంఓ రెగ్యులేషన్‌ను వ్యవసాయ మంత్రిత్వశాఖ చేతికి ఇచ్చే ప్రయత్నంలాగా, జీఎంఓ(GMO)/ట్రాన్స్‌జెనిక్ విత్తనాల రిజిస్ట్రేషన్‌కు బ్యాక్‌డోర్ తెరుస్తున్నట్టు కనబడుతోంది.

స్పష్టమైన కాన్ఫ్లిక్ట్ ఆఫ్ ఇంటరెస్ట్: వ్యవసాయ మంత్రిత్వశాఖ ప్రధాన లక్ష్యం: ఉత్పాదకత పెంచడం, సీడ్ ఇండస్ట్రీని "ప్రమోట్" చేయడం. బయోసేఫ్టీ రెగ్యులేషన్ లక్ష్యం: పర్యావరణం & ఆరోగ్య రక్షణ. రెండూ ఒకే మంత్రిత్వశాఖ చేతిలో ఉంటే → ఇండస్ట్రీ ఒత్తిడికి బయోసేఫ్టీ బలి అవుతుంది (ఇప్పటికే జరుగుతోందని GEACలో జరిగిన ఉదాహరణలు ఉన్నాయి).

-

Draft Seeds Bill 2025 :: ముసాయిదా విత్తనాల బిల్లు 2025

Red Flag 15

Sec. 16 Evaluation of Performance - 16(3) provides for the recognition by Central Government of **any organisation established in territory outside India for conducting trials to assess** the Value for Cultivation and Use (VCU) of any kind or variety as may be prescribed!

This provision in effect ridicules the science behind India's decades-long varietal release system and evaluation trials system.

Sec.43(2)(n) is a related provision.

Red Flag 16

Sec. 15 should have had Refusal in addition to Revocation, Suspension and Withdrawal, and should have covered Synthetic Seed and the like.

Red Flag 17

Because the price regulation function has not been embedded in this Bill, protection of interests of seed-multiplying farmers for Seed Producers including procurement price has not been included in this Act.

హెచ్చరిక 15

సెక్షన్ 16 – పనితీరు మూల్యాంకనం: సెక్షన్ 16(3) – విదేశీ సంస్థలను సాగు మరియు వినియోగ విలువ (VCU - Value for Cultivation and Use) అంచనా వేయడానికి పరీక్షలు నిర్వహించే సంస్థగా గుర్తించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఇస్తున్నారు. విదేశంలో జరిపిన ట్రయల్స్ భారతదేశ వాతావరణం, మట్టి, వ్యాధులు, పంట నమూనాలకు ఎలా సరిపడతాయి? ఈ నిబంధన వాస్తవానికి భారతదేశంలో దశాబ్దాలుగా అమలులో ఉన్న వంగడాల (varietal release system) విడుదల విధానం మరియు మూల్యాంకన పరీక్షల శాస్త్రీయ వ్యవస్థను అపహాస్యం చేస్తోంది. సెక్షన్ 43(2)(n) దీనికి సంబంధించిన నిబంధన (రూల్-మేకింగ్ పవర్)

హెచ్చరిక 16

సెక్షన్ 15 – రిజిస్ట్రేషన్ రద్దు, నిలిపివేత, ఉపసంహరణ మాత్రమే ఉన్నాయి. తిరస్కరణ (Refusal) అనే అంశం లేదు – అంటే దరఖాస్తు రిజెక్ట్ చేసే అధికారం స్పష్టంగా లేదు. కృత్రిమ విత్తనం (synthetic seed) వంటి వాటిని కూడా రిజిస్టర్ చేయాల్సిందే మరి, తిరస్కరించే హక్కు కల్పించకపోతే. ఇది రిజిస్ట్రేషన్ సబ్-కమిటీకి దాదాపు "రిజిస్టర్ చేయాల్సిందే" అన్నట్లు బంధిస్తుంది.

హెచ్చరిక 17

ఈ బిల్‌లో ధరల నియంత్రణ (Price Regulation) అంశం పొందుపరచనందున, సీడ్ ప్రొడ్యూసర్ కంపెనీల కోసం విత్తనాలు పండించే రైతుల (Seed-Multiplying Farmers) హక్కులు, వారికి చెల్లించాల్సిన కనీస ధర (Procurement Price), బోనస్ మొదలైనవి ఎక్కడా లేవు. ఇప్పటివరకు కొన్ని రాష్ట్రాలు (తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక) కాటన్, వరి విత్తనాలు పండించడం (ప్యాడీ సీడ్ ప్రొడక్షన్) కోసం MSP లాంటి విధానాలు అమలు చేస్తున్నాయి – ఈ బిల్ వాటిని కూడా బలహీనపరుస్తుంది. పెద్ద కంపెనీలు రైతులను ఒప్పంద సాగులో ఇష్టం వచ్చినట్లు దోచుకునే అవకాశం పెరుగుతుంది.

Worth noting from Draft Seeds Bill 2025

- Sec. 2(1)(c) - “brand name” means a brand which is identifiable by a distinct mark, design or name; **(In the PPV&FR Act 2001, “branded seed” means any seed put in a package or any other container and labelled in a manner indicating that such seed is of a variety protected under this Act)**
- Sec.2(1)(e) - Certification Agency definition is covering foreign certification agencies
- Sec.2(1)(l) - Farmer definition does not include what has been put in, in the 2010 amendments.
- Sec.2(1)(z) Seed means any type of living embryo or propagule, including seedlings.....**synthetic seeds** and other vegetatively.... (
- Sec.2(1)(zj) Variety - is not the same definition as given in PPV&FR Act 2001.
- If Sec.2(2) exists already, where is the need to have a different definition for some of the terms?

హెచ్చరిక – నిర్వచనాల్లోని తీవ్ర లోపాలు

సెక్షన్ 2(1)(c) – “Brand Name” : ““బ్రాండ్ నేమ్” అంటే ఒక ప్రత్యేకమైన గుర్తు, నమూనా లేదా పేరుతో గుర్తించగలిగే బ్రాండ్”; PPV&FR చట్టం ప్రకారం “బ్రాండెడ్ సీడ్” అంటే ఈ చట్టం క్రింద రక్షణ పొందిన రకానికి చెందిన విత్తనమని సూచించే విధంగా ఒక ప్యాకేజీ లేదా ఏదైనా కంటైనర్ లో ఉంచి లేబిల్ చేయబడిన విత్తనం. ఇక్కడ కేవలం “distinct mark, design or name” అయితే చాలు అని రాశారు. **ఫలితం:** ఏ కంపెనీ అయినా తన రకానికి ఒక బ్రాండ్ పేరు పెట్టి, రైతులు దాన్ని మార్పిడి/షేర్/విక్రయించకూడదనే నిబంధనను అమలు చేయవచ్చు. ఇది PPV&FR హక్కులను నీరుగారుస్తుంది.

సెక్షన్ 2(1)(e) – Certification Agency – ధృవీకరణ సంస్థ - నిర్వచనంలోనే విదేశీ ధృవీకరణ సంస్థలను చేర్చారు!

సెక్షన్ 2(1)(l) – రైతు (Farmer) నిర్వచనం: ఈ నిర్వచనంలో 2010 సవరణల్లో చేర్చిన అంశాలు ఇందులో చేర్చలేదు. 2010 సవరణల్లో రైతులకు ఇచ్చిన విస్తృత హక్కులు (సాంప్రదాయ రక్షణ, విత్తన బ్యాంకులు, FPOs మొదలైనవి) ఇక్కడ పూర్తిగా తొలగించారు. ఇప్పుడు రైతు అంటే కేవలం “భూమి సాగు చేసేవాడు” మాత్రమే – సామూహిక విత్తన రంగం, సంరక్షక రైతులు, మహిళా సమూహాలు బయట పడిపోతారు

సెక్షన్ 2(1)(z) – విత్తనం (Seed) నిర్వచనం : విత్తనం అంటే..... మొలకలతో సహా ఏ రకమైన జీవ పిండంమైనా లేదా విత్తన వ్యాప్తి కారకాలు.... కృత్రిమ విత్తనాలు మరియు ఇతర వృక్ష సంబంధమైన పునరుత్పత్తి అయ్యే పదార్థాలు కూడా చేరతాయి....

సెక్షన్ 2(1)(zj) – రకం (Variety) నిర్వచనం: 2001 PPV&FR చట్టంలో ఇచ్చిన నిర్వచనం ఇప్పుడు ఇక్కడ ఇచ్చిన నిర్వచనం ఒకటి కాదు.

సెక్షన్ 2(2) ఇప్పటికే ఉండగా, కొన్ని పదాలకు వేరే నిర్వచనాలు ఇవ్వాల్సిన అవసరం ఏముంది?

ఇది చట్టబద్ధంగా “repugnancy” (వైరుధ్యం) సృష్టిస్తుంది. ఉద్దేశ్యం స్పష్టం: PPV&FR యాక్ట్ హక్కులను, రైతుల అధికారాలను ఈ సీడ్స్ బిల్ ద్వారా రద్దు చేయడం/నీరుగార్చడం. ఈ నిర్వచనాల మార్పుల ద్వారా డ్రాఫ్ట్ సీడ్స్ బిల్ 2025 PPV&FR యాక్ట్ 2001ని పూర్తిగా అధిగమిస్తుంది. రైతుల హక్కులను కుదించి, కార్పొరేట్ హక్కులను విస్తరిస్తుంది. భారతదేశ సీడ్ సార్వభౌమత్వాన్ని చట్టబద్ధంగా ముగిస్తుంది. ఇది కేవలం సీడ్ రెగ్యులేషన్ బిల్ కాదు – ఇది భారత రైతాంగం మీద చట్టబద్ధమైన దాడి.

What would we like to see in the Seeds Bill? విత్తనాల బిల్లులో మనం ఏమి చూడాలనుకుంటున్నాము? (1/2)

- All definitions should be in line with definitions that are already present in the PPV&FR Act 2001 - for Farmer, for Branded Seed, for Variety, for Farmers' Variety etc.
- Definition for Farmer should include more than one person (severally or jointly), as given in the PPV&FR Act, especially those who are running community seed banks, and for community seed systems to be kept alive within a local geography, in a small scale (volume & value) - Farmers (individually and severally) should be clearly excluded from the purview of this legislation, even as Farmers' Varieties (registered under PPV&FR Act as well as unregistered) should be excluded.
- Certainly a Compensation related provision, with time bound, locally accessible mechanisms for such a Compensation. Compensation calculation formula cannot be just the seed cost, but the expected returns from a season lost due to faulty seed, as well as any losses to livestock and environmental resources also.
- A Compensation Fund is proposed, from the penalties collected from contraventions of the statute, in addition to government's budgetary allocations, for this purpose.
- Definition should include "Truthfully Labeled" and specifically mention that such seed should also conform to all the standards laid down
- Number of farmer representatives in the Central Seed Committee should be increased to at least two per zone, including one woman farmer per zone. The number of farmer representatives should be high even in the State Seed Committee.
- The Central and State Seed Committee should also include independent experts

ఈ క్రింది సూచనలు డ్రాఫ్ట్ సీడ్స్ బిల్ 2025ను రైతు-కేంద్రిత, సార్వభౌమ, PPV&FR హక్కులతో సమన్వయం చేసేలా మార్చే ముఖ్యమైన సవరణలు.

ప్రతిపాదిత సవరణ (రైతు-కేంద్రితం):

సెక్షన్ 1(3) – రైతుల హక్కులు (ప్రస్తుత ప్రోవైజోను పూర్తిగా మార్చాలి): ప్రతిపాదిత మాటలు (PPV&FR సెక్షన్ 39(1)(iv)కి అనుగుణంగా)

"Provided that nothing in this Act shall restrict the rights of the farmer to **grow, save, use, exchange, barter, share or sell his/her farm seed and planting material** except when he/she sells such seed or planting material **under a brand name already registered under this Act**." (ఇది రైతు హక్కును "మినహాయింపు" కాకుండా చట్టబద్ధ హక్కుగా నిలబెడుతుంది)

సెక్షన్ 2 – నిర్వచనాల్లో కొత్త క్లాజ్ జోడించాలి : "Branded seed means any seed that is expressly sold in a packed container with a label and under a trade name and cannot be farmers' varieties." (ఇది కంపెనీలు రైతుల రకాలకు బ్రాండ్ పేరు పెట్టి, రైతు హక్కులను దుర్వినియోగం చేయకుండా అడ్డుకుంటుంది)

"Truthfully Labelled" కొత్త నిర్వచనం జోడించాలి: ఇది ధృవీకరించబడకపోయినా **ఈ చట్టం క్రింద నిర్దేశించిన అన్ని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నట్లుగానే పరిగణించబడుతుంది

కేంద్ర & రాష్ట్ర విత్తన సమితుల్లో రైతు ప్రాతినిధ్యం బలోపేతం

- కేంద్ర విత్తన సమితి → కనీసం 12 మంది ప్రాక్టీసింగ్ రైతులు (ప్రతి అగ్రో-క్లైమాటిక్ జోన్‌కు 2 మంది, వీరిలో ఒకరు మహిళా రైతు).

- రాష్ట్ర విత్తన సమితి (15 సభ్యులు) → కనీసం 8 మంది రైతులు (కనీసం 3 మంది మహిళలు).

- రెండు సమితుల్లోనూ స్వతంత్ర నిపుణులు (PPV&FR అథారిటీ, ICAR వెలుపలి శాస్త్రవేత్తలు, ఎన్విరాన్‌మెంటలిస్టులు, బయోసేఫ్టీ నిపుణులు) తప్పనిసరి.

What would we like to see in the Seeds Bill? విత్తనాల బిల్లులో మనం ఏమి చూడాలనుకుంటున్నాము?(2/2)

- The Bill should have provisions to ensure transparency - the entire seed registry as well as all the players of the seed supply chain who are registered should be published in the public domain. Similar with all other data that is collected.
- State Government's authority to regulate is absolutely essential and cannot be usurped by the Union Govt. Here, "Refusal" to register should be part of the state government's powers - it could be of producers/processing units/importers/ retailers/distributors etc., or of particular varieties.
- Refusal to register should include Synthetic Seeds, and those varieties which are not bio-safe.
- Price regulation should be mandatory - and state governments should have the power to regulate seed price.
- Regulation of plant nurseries should be only above a particular scale (volume and value) and not of all plant nurseries - small units run by individual farmers cannot bear the burden of the paperwork required otherwise.
- All certification agencies should have full public disclosure related to conflict of interest with Producers and Sellers
- Samples: targets, size and sampling method should be absolutely scientific and should be specified in Rules
- In case of any conflict in provisions, the PPV&FR Act 2001 should prevail over the Seeds Act

ముఖ్యమైన సవరణలు :

నిర్వచనాలు – PPV&FR యాక్ట్ 2001తో 100% సమన్వయం : ఈ బిల్ లోని అన్ని నిర్వచనాలు PPV&FR యాక్ట్‌లో ఉన్నవాటికి (verbatim) సమానంగా ఉండాలి. ముఖ్యంగా: - రైతు (Farmer) → సెక్షన్ 2(k) ; - రైతుల రకం (Farmers' Variety) → సెక్షన్ 2(l) - రకం (Variety) → సెక్షన్ 2(za) - బ్రాండెడ్ విత్తనం (Branded Seed) → PPV&FRలో "branded seed" అంటే కేవలం రక్షిత రకాలు మాత్రమే అని స్పష్టం చేయాలి

కొత్త నిర్వచనం జోడించాలి:

"Community Seed System means a decentralized, farmer-managed system of conservation, improvement, production and distribution of farmers' varieties, operated severally or jointly by farmers, farmer groups, cooperatives, community seed banks within a local geography and on a non-commercial or small-scale commercial basis as may be prescribed."

"సామూహిక విత్తన వ్యవస్థ (Community Seed System) అంటే రైతులు, రైతు సంఘాలు, సహకార సంఘాలు, కమ్యూనిటీ విత్తన బ్యాంకులు కలిసి లేదా విడివిడిగా నిర్వహించే వికేంద్రీకృత పద్ధతి. ఈ పద్ధతిలో రైతుల రకాలను స్థానిక భౌగోళిక పరిధిలో సంరక్షించడం, మెరుగుపరచడం, ఉత్పత్తి చేయడం మరియు పంపిణీ చేయడం జరుగుతుంది. ఇది వాణిజ్యేతర లేదా చిన్న స్థాయి వాణిజ్య ప్రాతిపదికన, నిర్దేశిత నిబంధనల ప్రకారం నిర్వహించబడుతుంది."

రైతులు & కమ్యూనిటీ సీడ్ సిస్టమ్‌ను చట్టం పరిధి నుంచి పూర్తి మినహాయింపు

సెక్షన్ 1(3)లో కొత్త ప్రొవైజో జోడించాలి: "Provided further that nothing in this Act shall apply to any farmer (individually or severally/jointly), farmer producer organisation, cooperative, community seed bank or community seed system as defined under this Act. Provided also that Farmers' Varieties (whether registered under PPV&FR Act or not) shall remain completely outside the purview of registration, certification, labelling or any other regulatory requirement under this Act."

ఈ చట్టంలోని ఏదీ ఏ రైతుకూ (వ్యక్తిగతంగా లేదా గుంపుగా/ఉమ్మడిగా), రైతు ఉత్పత్తిదారుల సంస్థకు, సహకార సంఘానికి, కమ్యూనిటీ విత్తన బ్యాంకు లేదా ఈ చట్టంలో నిర్వచించిన కమ్యూనిటీ విత్తన విధానానికి వర్తించదు. అలాగే, రైతుల రకాల గురించి (అవి PPV&FR చట్టం ప్రకారం నమోదై ఉన్నా, లేకున్నా) ఈ చట్టంలోని నమోదు, ధృవీకరణ, లేబులింగ్ లేదా ఇతర నియంత్రణ అవసరాల పరిధికి పూర్తిగా వెలుపల ఉంటాయి.

పరిహారం (Compensation) – తప్పనిసరి నిబంధన : కొత్త అధ్యాయం లేదా సెక్షన్ 23A జోడించాలి: విత్తన వైఫల్యం వల్ల నష్టపోయిన రైతుకు 90 రోజుల్లోపు ప రిహారం ఇవ్వాలి.
స్థానిక స్థాయి క్లెయిమ్ సెటిల్‌మెంట్ కమిటీ
సీడ్ కంపెన్సేషన్ ఫండ్ ఏర్పాటు: - జరిమానాల్లో % ; - కేంద్ర + రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెటరీ కేటాయింపులు; - ఈ ఫండ్ నుంచే పరిహారం చెల్లించాలి (బీమా కంపెనీలు కాదు).

పూర్తి పారదర్శకత (Transparency): బిల్లులో పారదర్శకతను నిర్ధారించే నిబంధనలు ఉండాలి – మొత్తం విత్తన రిజిస్టరీతోపాటు నమోదు చేసుకున్న విత్తన సరఫరా గొలుసులో నమోదు చేయబడిన భాగస్వాములందారి వివరాలు ప్రజా డొమైన్ లో ప్రచురించాలి. సేకరించబడే ఇతర అన్ని డేటకూ ఇదే వర్తిస్తుంది. “All data under this Act – including the National Seed Register , list of all licensed producers, processors, importers, distributors, retailers, nurseries, all trial data, VCU/DUS, all inspection reports, all penalties imposed, all compensation claims & payments – shall be proactively disclosed in the public domain in machine-readable format within 15 days of the event. The Central & State Governments shall maintain a single public portal for the same.”

రాష్ట్ర ప్రభుత్వాల అధికారాన్ని రక్షించడం – రిఫ్యూజల్ పవర్ తప్పనిసరి: సెక్షన్ 15 & 17లో సవరణ జోడించాలి: “The appropriate Government (Central or State) shall have the power to refuse registration/licensing of: - any producer, processor, importer, distributor, retailer, nursery; - any kind or variety (including synthetic seeds, gene-edited seeds, terminator seeds, etc.) on grounds of **public interest, bio-safety, environmental safety, farmer interest, or non-compliance with state-specific agro-climatic requirements**.” రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ రిఫ్యూజల్ పవర్ తప్పనిసరిగా ఉండాలి. కేంద్రం దీన్ని ఓవర్‌రైడ్ చేయకూడదు.

సింథటిక్ సీడ్స్ & బయో-అన్‌సేఫ్ రకాలపై నిషేధం: సెక్షన్ 14 లేదా 15లో స్పష్టమైన క్లాజ్: “No kind or variety involving synthetic biology, gene-drive, terminator technology or any variety **not cleared under the Environment Protection Act 1986** shall be eligible for registration. Such applications shall be mandatorily refused.”

ధర నియంత్రణ తప్పనిసరి & రాష్ట్రాల అధికారం: కొత్త సెక్షన్ 22A జోడించాలి: “The appropriate Government (State Government in respect of varieties primarily sold within the State, and Central Government in respect of inter-state varieties) **shall fix the maximum sale price** of every registered kind or variety of seed. The price fixation shall be done **every season** in consultation with farmer organisations and shall include reasonable profit margin for seed producers but shall ensure affordability for farmers.”

PPV&FR యాక్ట్‌కు ప్రాధాన్యత (Non-Obstante Clause) : సెక్షన్ 41ను పూర్తిగా మార్చి కొత్తగా రాయాలి: “In case of any inconsistency between the provisions of this Act and the Protection of Plant Varieties and Farmers’ Rights Act, 2001, the provisions of the PPV&FR Act, 2001 shall prevail .”